Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly

ANDHRA PRADESH, INDIA


Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 6 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 నవంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

(గత సంచిక తరువాయి)

క్రీస్తుకు పూర్వము దేవుడు ఏర్పరచుకొన్న జనాంగం ఇశ్రాయేలీయులు. వారిలో ప్రవక్తలనేర్పరిచి వారిద్వారా కొన్ని విధులను కట్టడలను ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చారని బైబిలు చెబుతుంది. అందులో భాగమే బలి ఇచ్చుటన్నది. నిజంగా దేవుడు బలికోర్తాడా? అంటే కోరలేదనే చెప్పాలి. కాని మనుష్యుల కొరకు అనగా వారి పాపాలను పరిహరించుట కొరకు వారిచే ఆచరింపజేయుటకు ప్రవక్తలచే చెప్పబడిందే బలి. అది భవిష్యత్తులో ఏర్పాటు చేసి అమలుపర్చనైయున్న క్రీస్తు శిలువ మరణానికి సాదృశ్యం! అందువలనే యేసుక్రీస్తును గూర్చి బైబిల్లో 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడింది. దేవుడు మనుష్యుల పాప ప్రాయశ్చిత్తార్థం ఏర్పాటు చేసుకొన్న బలిపశువే యేసు. అనగా 'దేవుని గొర్రెపిల్ల' యేసు అని లేఖనాలు చెప్పుటను 'గ్రహించుట' చాలా అవసరం. దేవుడు తన బిడ్డలమైన మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు మనపై తన కృపను వెల్లడి చేసేందుకు ఏర్పరిచిందే యేసు శిలువ మరణం. మనల్ని శిక్షించి మన పాపాల్ని యేసు మీద వేసి ఆయన్ని శిలువ కప్పగించెనని లేఖనాలు బయల్పరుస్తున్నాయి. తద్వారా మన హృదయాలు ఎంతో సంతోషిస్తూ దేవుని ప్రతిదినం మహిమపరచ బద్ధులమై యున్నాము. మన నిమిత్తం అంతటి శిక్షను భరించుటకు యేసు తన్నుతాను శిలువకు అప్పగించుకొన్న విధానమూ ఎంతో కీర్తించదగినదిగా, స్తోత్రార్హమైనదిగా ఉన్నది. అందుకు తండ్రియైన దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రములు. ఎందుకు దేవునికి, యేసుకీ మనపై అంత ప్రేమ? అని ఎవరైనా ఆలోచిస్తే... దేవుడు యేసుకే గాక మనందరికీ




కూడా తండ్రియైన దేవుడు. కాబట్టి దైవాంశతో మానవునిగా లోకాన జన్మించి మనవలే శ్రమ పడిన యేసు దైవమానవుడు. మనకోసం ఎవరైనా ఏదైనా త్యాగం చేయగలరేమోగాని తమ ప్రాణాన్ని ధారబోయలేరన్నది ఎంతైనా నమ్మదగింది! అందుకు భిన్నంగా యేసు తన సహోదరులమైన మనకోసం తన ప్రాణం పెట్టారు. ఆయన తన శిష్యులకూ అదే వరవడి నేర్పారు. 2లో


## ప్రభువా ఇక చాలు!

మే నెలకు ముందు వర్షాల్లేక రాష్ట్రం విలవిల్లాడింది.. ఎండలు ప్రతాపం చూపాయి. ప్రజలు నీళ్లకై కిలోమీటర్ల దూరాన ప్రయాణించాల్సి వచ్చింది. క్రైస్తవనాడు పరిస్థితులను అవగాహన చేసుకొంది. దేవుడిచ్చిన వాగ్దానాలను బట్టి దేవున్ని వేడింది. మేనెల 1-15 క్రైస్తవనాడులో ఆ విషయం కన్పిస్తుంది. పాఠకులూ ప్రార్థించారు. క్రైస్తవనాడు స్థాపించిన గత నాలుగేండ్ల నుండి వర్షాలకై ఇలా ప్రార్థించి దేవుని అడగలేదు. కానీ ఈ సంవత్సరం ప్రజల ఇక్కట్లు చూచి క్రైస్తవనాడు తట్టుకోలేకపోయింది.. దేవుని వేడింది. దేవుడా వేడుకోలును విన్నారు! తత్‌ఫలితం.. రాష్ట్రంలో ఇప్పటి వరకు కనీవినీ ఎరుగని రీతిన వర్షపాతం నమోదైంది. అందుకు 'దేవునికి స్తోత్రము.' గత 50 ఏళ్లలో ఇదే రికార్డని అధికారులు చెబుతున్నారు. విశాఖలోనైతే మరో రెండేండ్ల వరకు నీటికి ఇక్కట్లుండవని చెబుతున్నారు. జలాశయాలు నిండుకుండలయాయి. అడుగంటిన 3లో

పాస్టర్ కె.సుందర్‌రాజ్ (శ్రీకాళహస్తి) రచించిన 'నేటికీ స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం'లో ముఖ్యాంశాలు వచ్చే సంచిక నుంచి చదవండి. మీ స్పందనలూ తెలియజేయండి

## అంతర్జాతీయ సదస్సుకు హైదరాబాదే వేదిక : రోశయ్య


అంతర్జాతీయ సదస్సులను నిర్వహించేందుకు దేశంలోనే హైదరాబాద్ సరైన వేదికని ముఖ్యమంత్రి రోశయ్య అన్నారు. ఇంటర్నేషనల్ కాంగ్రెస్ అండ్ కన్వెన్షన్ (ఇకా) 49వ సదస్సును హైదరాబాద్‌లో ఆయన ప్రారంభిస్తూ పై మాటన్నారు.



### టూకీగా...

- 3జి సేవలను నిలిపివేయాలని సర్వీస్ ప్రొవైడర్లకు కేంద్రం ఆదేశం!
- 'ఐరాస-మహిళ' బోర్డులో భారత్‌కు సభ్యత్వం లభించింది.
- పాలనలో కాంగ్రెస్‌కు ఎదురులేదని సిఎం రోశయ్య కాంగ్రెస్‌పార్టీ 125 ఏళ్ల ఉత్సవాల్లో అన్నారు.

## భారత్‌కు బ్రిటన్ మద్దతు



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతిచ్చేందుకు బ్రిటన్ సంసిద్ధత తెలిపింది. ఇప్పటికే అమెరికా భారత్‌కు మద్దతిచ్చింది. దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో జరుగుతున్న జీ-20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని మన్మోహన్ సింగ్, బ్రిటన్ ప్రధాని డేవిడ్ కెమెరాన్‌తో సమావేశమయ్యారు.


## మార్చి 9 నుంచి ఇంటర్, 21 లేదా 23 నుంచి టెన్త్ పరీక్షలు!

ఇంటర్ పరీక్షలను మార్చి 9వ తేదీ నుంచి 28 వరకు జరుగుతాయి. అలాగే టెన్త్ పరీక్షలు 21 లేదా 23 మార్చి నుంచి జరిగేందుకు అవకాశముందని తెలుస్తోంది.




KERUGMA FESTIVALS
4,5,6 February 2011
కెరుగ్మా (సువార్త ప్రకటన) మహోత్సవాలు
4.5.6 ఫిబ్రవరి 2011 (శుక్ర, శని, ఆది)
జీవజలములు రేడియో పరిచర్య ఆధ్వర్యంలో, వైజాగ్ సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం గ్రౌండ్‌లో జరుపబడును.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటి పేజి తరువాయి)

ఆ శిష్యులు కూడా తమ బ్రతుకు కాలంలో దేవుడు తమచే వ్రాయించిన రచనల్లో అదే వ్రాసారు. తమ బ్రతుకుల్లో అదే చేసి చూపారు. ఆయా రచనల సంకలనంతో సంపూర్ణమైన దైవ గ్రంథంగా బైబిలు ప్రతీ క్రైస్తవ కుటుంబాలచే కొనియాడబడుతుంది. కోట్లాదిమంది క్రైస్తవులచే బైబిలు ప్రతిదినం బోధించ బడుతుంది. ప్రపంచంలో అత్యధికంగా ముద్రించ బడుతుంది. అత్యధికంగా అమ్మబడుతున్న పుస్తకాల్లో అగ్రతాంబూలం అందుకొంటుంది. ఇది నిత్యసత్యం. విశ్వవ్యాప్తంగా ఎందరో కక్షచేత, మిషచేత కూడా బైబిలును చదువుతున్నారు. ఏదైతేనేం అట్టివారి చేత కూడా చదివింపజేసుకుంటూ వారిచే తనకు వ్యతిరేకంగా అనేక పుస్తకాలను వ్రాయించుకుంటున్న బైబిలు గొప్పతనాన్ని ఏమని వర్ణించగలం, ఎంతని వర్ణించగలం. అందుకు 'దేవునికి స్తోత్రము'. అట్టి గొప్పగ్రంథము బైబిలును కలిగియుండుట, తద్వారా దేవుని ఎరుగుట, క్రైస్తవులకున్న గొప్ప భాగ్యమనుట ఎంతమాత్రమూ అతిశయోక్తి కాదు. అట్టి గ్రంధాన్ని ధ్యానిస్తూ తామెరిగింది ఎరుగని అనేకులకు రాతల ద్వారా నోటిద్వారా బోధిస్తున్న క్రైస్తవులెంత ధన్యులో గదా! బైబిల్లోనున్న గొప్ప సంగతేంటంటే ఎవర్నీ మతం మారమని చెప్పదు. మతం మార్చేవారిని, మారినవారిని కూడా ద్వేషిస్తుంది. నరకాగ్నికి అట్టివారు పాత్రులంటుంది.

'దేవుని గొర్రెపిల్ల' అని బైబిల్లో చెప్పబడిన యేసుక్రీస్తుని గూర్చి కొన్ని లేఖన భాగాలను వరుసగా చదవండి.. గ్రహించండి. మీకు సమ్మతమైతే అనేకులకు తెలియపర్చండి. ఏ సందేహమైనా ఉంటే తప్పక సంప్రదించండి. 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్నిపైన మీరు చదివారు. ఆ గొర్రెపిల్ల ఎలాంటి కార్యం మన కొరకు చేయనైయుందో కూడా ఆ లేఖన భాగంలోనే చూచారు. ఇక మన పాపాల్ని తానే విధంగా తీసివేసి మనల్ని పరిశుద్ధులుగా మార్చి దేవుని ఎదుట నిలబెడుతుందో కూడా లేఖనాలను బట్టియే గ్రహించుదాం.

యేసుక్రీస్తు శిలువ వేయబడకముందు నాటి పాలకుల ఎదుటకు తేబడ్డారు. అప్పటికే ఆయనెంతో ప్రసిద్ధి చెందిన వారైనా తనను గూర్చి పూర్వమే వ్రాయబడిన లేఖనాన్ని నెరవేర్చుటకు మౌనంగా ఉన్నారు. క్రీస్తు పుట్టుకకు సుమారు 750 సంవత్సరాలకు పూర్వమే యెషయా అను ప్రవక్తచే దేవుడు పలికించిన లేఖనం చదవండి.

★ **అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరవలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొర్రెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరవలేదు.** (వచ్చేసంచికలో)

www.christavanaadu.com

__లోకోక్తి__ : మితిమీరిన ఆశలకు పోయేవాడు ఎక్కువగా మోసాలకు గురి అవుతాడు – అరిస్టాటిల్

# వేల్పులలో నీవంటివారెవరు?

(గత సంచిక తరువాయి)



సహోదరి వివేకవతి. జో
విజయనగరం

**__స్వరము :__** యెహోవా స్వరము బలమైనది. ప్రభావముగలది. ఆయన స్వరము అగ్నిజ్వాలలను ప్రజ్వలింపజేయును.

**__శాసనములు :__** ఆయన శాసనములు నమ్మదగినవి. శాశ్వతమైన నీతిగలవి

**__న్యాయవిధులు :__** ఆయన న్యాయవిధులు యథార్థములైనవి, నీతిగలవి. సత్యమైనవి. కేవలము న్యాయమైనవి.

**__ధర్మము :__** యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది అది కనులకు వెలుగిచ్చును.

**__కృప :__** యెహోవా కృష ఉత్తమమైనది. ఆకాశముకంటే ఎత్తైనది. ఆయన కృప మన యెడల హెచ్చయినది. కృప అమూల్యమైనది.

**__రాజ్యము :__** ఆయన రాజ్యము నీతి, సమాధానము పరిశుద్ధాత్మయందలి ఆనందము. రాజ్యమునిత్యమది.

**__రధములు :__** సహస్రములు సహస్రసహస్రము.

**__సైన్యములు :__** సైన్యములకు అధిపతియగు యెహోవా అని పేరు. వేవేల సైన్యములకు అధిపతి.

**__స్థితి :__** ఉన్నవాడు, అనువాడు, ఆదియు, అంతమునైనవాడు, అల్ఫయు, ఒమెగయు, ఆయన కిష్టమైనవన్నియు ఆయన జరిగించువాడు.

**__మహిమకార్యములు :__** ఆకాశమును దానిలో ఉన్నవి. భూమియు, దానిలోనున్నవి. సముద్రమును దానిలోనున్నవన్నియు, సృజియించినవాడు. కేవలము ఆయన నోటి ఊపిరివలన సర్వసమూహములు కల్గెను. శూన్యమండలముపైని భూమిని వ్రేలాడజేసెను. ఆయన జలములకు హద్దు నియమించెను. ఆయన ఊపిరి విడువగా ఆకాశవిశాలమునకు అందము వచ్చును. జానతో ఆకారమును కొలవగలిగినవాడెవడు? (యెహోవా తప్ప). పర్వతములను త్రాసులో తూచగలవాడెవడు? (యెహోవా తప్ప). వర్షమునకు కట్టడ నియమించినవాడు. ప్రయాణమును బట్టి జలములకు ఇంతకొలత అని నియమించినవాడు. ఉరుముతో కూడిన మెరుపునకు మార్గమేర్పరచెను. అగోచరుడు, వెలుగునివసించుచోటు, ఎవరికి తెలియును? (యెహోవాకు తప్ప) మంచుబిందువులను పుట్టించువాడెవడు? (యెహోవా తప్ప). ఆకాశమండలము యొక్క కట్టడలు, తెలిసినవారెవరు? (యెహోవా తప్ప). తన పుడిషిటితో జలములను కొలచిన వారెవరు? (యెహోవాతప్ప) దేవుని ఊపిరివలన మంచుపుట్టును. మేఘములను తనకు వాహనముగా చేసికొని, గాలి రెక్కల మీద గమనము చేయువాడు. ఆయన సన్నిధికాంతిలోనుండి నిప్పుకణములు పుట్టును. తన కరుణతో నరునికి నిర్దోషత్వమును. తన నిత్యసంకల్పముతో తను పంపిన కుమారుని విశ్వసించినవారి విమోచనమును గావించి. తాను నిర్మించి, క్రొత్త ఆకాశము, క్రొత్త భూమిలో నివాసములు, ఏర్పరచిన వాడు, సర్వశక్తుడు.

**__గమనిక :__** యెహోవా యొక్క మహిమాతిశయములను పొగడగ నేనెంతటిదానను? కారణం...
ఈ విశాలాకాశం, కాగితముగ మారి, సముద్రములన్నియు సిరాగమారి, చెట్లకొమ్మలన్నియు కలములుగమారి, ఆయన మహిమ వరి&షంచినా సరే తరగనిది. అని భక్తుల ఉవాచ. కనుక నాయీ చిన్న ప్రయత్నం సముద్రంలో కాకిరెట్టంత పరిమాణంకన్నా చిన్నది.

**యుగయుగములకు ఆయన మహిమ నిత్యముండును గాక!**

# 'యేసుక్రీస్తు ఫోటో'

## ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా?



వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైబెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో !

**చదవండి! లేఖనాల్లో బలపడండి!! అందరికీ తెలియజేయండి !!!**

- **సంఘాల్లో స్త్రీలు మౌనంగా ఉండాల్సిందేనా?**
- **వాయిద్యాలు వాయించరాదా?**
- **క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?**
- **పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయం అవుతాయా?**
- **లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?**
- **తదితర అనేక ప్రశ్నలపై లేఖనానుసార జవాబులు త్వరలో..**

**చదవండి.. బలపడండి.. మా కొరకు ప్రార్థించండి.**

**ఇట్లాంటి ప్రశ్నలు / సందేహాలు మీకేమొచ్చినా ఉత్తరం వ్రాయండి.**

SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES
SANITARY WARE
#46-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15



## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి


| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR)
Sahithi Jewellers
BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 5 సంచిక : 6 1 -15 నవంబర్, 2010

★ ★ ★

# మర్చిపోలేదు కానీ... ఖర్చుపెట్టం

ఎందరో తమ పితరుల, తలిదండ్రుల ఆస్తులకు వారసులవగలుగుతున్నారే గాని వారి జీవన విధానాలకు మాత్రం దూరంగానే ఉంటుంటారు. అలాగే మరికొందరు తాము సంపాదించింది, ఇకపై సంపాదించబోయేది కూడా బిడ్డలకే బ్రదర్ అంటుంటారు. పై రెండు కోవలకు చెందిన వారు దురదృష్టవశాత్తూ ఆయా పితరులను, తలిదండ్రులను లేక బిడ్డలను పోగొట్టుకుంటే వారి జ్ఞాపకాలు అప్పటికి మాత్రమే గుర్తుంచుకొనువారిగానే కనబడ్తుంటారు. దినములు గడుస్తున్న కొలదీ వారిని గుర్తైతే పెట్టుకుంటామంటారేగాని వారి పేరున ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయుట కిష్టపడనివారిగానే మారిపోతుంటారు. వారి ధనం వారికా బుద్ధిని కలుగుజేస్తుందనుకోవాలా? లేక దనాన్నే అమితంగా ప్రేమించువారని వారిని భావించాలా? క్రైస్తవుల్లో ఇట్టి వారు దౌర్భాగ్యులే! అంటున్న లేఖన పండితుల మాటలు వీరి ప్రవర్తనను బట్టి నిజమన్పిస్తుంటాయి. తమ వారు బ్రతికున్నప్పుడే ప్రేమ! వారు చచ్చిన తర్వాత వారిపై ప్రేమే వీరిలో చచ్చిపోతుంది!! ఈ విషయంలో క్రైస్తవేతరులెందరికో మాదిరి. తమ వారు గతించి ఎన్నో సంవత్సారాలైనా వారిని మరువక గుర్తుంచుకొంటుంటారు. వారిపేరున అనేకులకు సహకరిస్తుంటారు. ఆవిధంగా వారిని గుర్తుచేసుకుంటూ ఆత్మానందాన్ని అనుభవిస్తుంటారు. మరి తమ వారినే గుర్తుంచుకోని.. గుర్తుంచుకొన్నట్లు ఇతరులకు తెలియజేయని క్రైస్తవులన్పించుకొంటున్నవారు మాత్రం 'మర్చిపోలేదు కానీ... ఖర్చుపెట్టం' అన్న చందాన జీవిస్తుంటారు. అట్టివారు సేవచేయాలన్న యేసు మాటలేం గుర్తుంచుకొంటారన్నదీ ఓ ప్రశ్నే. మనస్సాక్షికి సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉండుటెంతో కష్టతరం!

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 78

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



- వై.ఎల్. రవిరాజు

గత సంచికల్లో ఆలోచనల్లో తేడాలను గమనించాము. అవి ఈ లోక ఆలోచనలు. దేవునిచే పిలువబడినవారి ఆలోచనలను మనం ఒకసారి చూద్దాం.

లోకంలో మంచి, చెడు ఆలోచనలు ఉన్నట్లే దేవునియందు ఉన్నవారియెడల కూడా రెండు రకాల ఆలోచనలు ఉంటాయి. అందు దేవునికి అనుకూలమైనవి, దేవునికి ప్రతికూలమైనవి ఉంటాయి. దేవునిచెంత ఉన్నవారిలో కూడా ఇలాంటి తేడాలు ఉంటాయా అని ఆశ్చర్యపోనక్కర్లేదు. ఎందుకంటే దేవుడే తన గ్రంథంలో వారి విషయమై ఎన్నో లేఖనాలు వ్రాయించారు. దేవునియందున్న వారిలోనేనా అని అనుకుంటున్నారా? కాదు సుమా! ఆయన దగ్గర ఉన్న దేవదూతలతో సహా ఆలోచనల్లో ఈ వ్యత్యాసాలు కానవస్తాయి. మనుష్యులైతే తప్పుచేస్తారెమో గాని దూతలు కూడానా అని అనుకుంటున్నారా! అవి కూడా తప్పులు చేసినట్లు బైబిల్లో చూడగలం.

★ **దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను.**

చూచారుగా! దూతలు పాపము చేసినప్పుడు వారిని కూడా పాతాళములో శిక్షిస్తారని మనకు అర్థమౌతుంది. అలా శిక్షింపబడి మనకోసం విడుదల చేయబడినవాడే సాతాను. సాతాను మనకు మాత్రమే అపవాది, దేవునికి కాదు. అందుకే దేవుడు 'మీ అపవాది' అని వ్రాయించారు. అలాగే దానిని మనము శీఘ్రముగా త్రొక్కుతామని కూడా వ్రాయబడింది.

మనకు ఎప్పుడైన ఈ సాతాను కన్పడ్డాడా? పోనీ ఎప్పుడైనా మాట్లాడాడా? లేదనే చెప్తారు అందరు. మనకు ప్రత్యేకంగా సాతాను కన్పడదు.. మాట్లాడదు. ఎందుకంటే దేవుడు, దయ్యం ఇద్దరూ నివసించేది మన ఆలోచనలోనే అని గుర్తించండి. దేవుడంటే – మంచి; అలాగే దెయ్యమంటే –చెడు. అంతే తేడా! మనలో ఉన్న చెడును శీఘ్రముగా మన పాదాలతో త్రొక్కేస్తే దేవుడే (మంచిఆలోచన) మనలో ఉండి అదే పాదాలతో 'ముందుకు' నడిపిస్తారు. అంతేగాని దేవుడు, దయ్యాలు ప్రత్యేకించి కన్పబడవు. యేసుక్రీస్తు –నేను శిలువ వేయబడుతున్నాను అని అన్నందుకు పేతురు ఎమ్మన్నారో మీకు తెలుసుగదా!.. సరే నేనే చెప్తాను. యేసు తాను పొందబోయే శిలువ మరణాన్ని గూర్చి మాట్లాడునప్పుడు పేతురేమన్నాడో చదవండి.

★ **పేతురు ఆయనను ఒకవైపుకు తీసుకొని పోయి– ప్రభువా, అది నీకు దూరమగుగాక, అది నీ కెన్నడును కలుగదని ఆయనను గద్దించెను.**

అందుకు యేసుక్రీస్తు ఇంతమంది శిష్యులలో నా గురించి ఇంతబాగా ఆలోచించినవాడివి నువ్వొక్కడివే అని పొగడలేదు. పేతురును చూచి సాతానా వెనుకకు వెళ్ళు అని గద్దించారు. పేతురును సాతానా అని అనుటకు కారణం ఆయన చెడు తలంపే. ఇస్కరియోతుయూదాను సాతానా అని అనలేదు 'చెలికాడా' అన్నారు. ఎందుకంటే అది దేవుని ఏర్పాటు. అది మనకు పాపావిమోచనకు దేవుని సంకల్పం. మనలో దేవుడు మాట్లాడుతున్నారో లేక సాతాను మాట్లాడుతున్నాడో తెలుసుకోవాలంటే మనకు దేవుడు ఇచ్చిన అణ్వాస్త్రం బైబిల్లో గల ఆయన మాటలే. దేవుని మాటలు మనలో ఉంటే సాతాను(చెడు ఆలోచనలు) దూరంగా వెనుకకు చూడకుండా పారిపోతాయి..గమనించండి, బైబిలు చదివి గ్రహించండి.

**గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.**

**★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును**

**వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.**

**క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు**

# ప్రభువా ఇక చాలు!

(మొదటి పేజి తరువాయి)

భూగర్భజలాలు పెరిగాయి. ఇది దేవుడు మన రాష్ట్రం యెడల చేసిన కార్యం. మన ప్రార్థనా విన్నపములు వినిన దేవుడే మనకు నిరంతరం ఆదరణ. దేవుడు ఏ కార్యం నెరవేర్చాలన్నా బైబిల్లోగల లేఖనాలే ఆధారం. ఆయా లేఖనాలే దేవుడు మనయెడల ఏం చేస్తారో తెలుపుతాయి. వాటిని బట్టి మాత్రమే ఆయన్ను మనం వేడాలి. మన కోరిక అనేకులకు ఆశీర్వాదమవాలి. అపుడే మన ప్రార్థనలకు దేవుడు జవాబు వెంటనే ఇస్తారు. అక్కరలు గల అనేక విషయాల్లో మన రాష్ట్రం కోసం మనం ఇలా ప్రార్థిద్దాం... ఫలితాలు దేవుడిస్తారు... ఇది బైబిలు బయల్పరచిన నిజం. ఇప్పుడు ఇంకెన్నో తుఫానులొస్తాయన్న వార్తలతో ప్రజలు భీతావహులౌతున్నారు. అందుకే క్రైస్తవనాడు 'మరల ప్రార్థిస్తూ దేవుని వేడుతుంది... ప్రభువా ఈ సంవత్సరంలో వర్షాలిక చాలని!' మన మనవి విని దాని సఫలము చేయు 'దేవునికి స్తోత్రము'. రుతువుల ప్రకారం 'దీవెనకరమగు' వర్షాలను దయచేస్తానన్న దేవుని మాటే మనకు శిరోధార్యం... బలం! ఆమాటను బట్టే మే నెల క్రైస్తవనాడు దేవుని వేడింది. ఆ వేడుకోలునుబట్టి ఆశీర్వాదకరమగు వర్షాన్నిచ్చిన దేవునికి మరోమారు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. –క్రైస్తవనాడు.

★ **నన్ను బలపరచువాని బట్టియే నేను** (మనం) **సమస్తమును చేయగలను** (ఫిలి)

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C — Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

## పక్షపత్రికంటే... 15 రోజులకోసారి అలా నెలకు రెండుసార్లు వచ్చేది

**అది చేతల్లో చూపింది 'క్రైస్తవనాడు' పేపరు!**

**❑ ప్రతీ పేపరు 8 పేజీలతో ❑ ప్రత్యేక సంచికలు 20/16 పేజీలతో ❑ ఇది 'క్రైస్తవనాడు' కే చెల్లిందన్నది పాఠకుల అభిప్రాయం**

**ఎవర్నో ఒకర్ని పొగడుతూ పత్రికను ముప్పావు నింపే స్థితి 'క్రైస్తవనాడు'కు లేదు... రాదు! యేసుని.. ఆయన తెలిపిన జ్ఞానాన్ని ఎక్కువ శాతం వివరిస్తుంది 'క్రైస్తవనాడు'. దేవునిగూర్చి అనేక మర్మగర్భ సంగతులే కాక క్రైస్తవేతరులను నొప్పించక, ఆలోచింపజేసే రచనలతో.. సువార్త ఎలా చేయాలో తెలిపే ప్రేమతో కూడిన రాతలకు సాక్షి 'క్రైస్తవనాడు'. ఆయా రచనల్లో అధికశాతం యాజమాన్యకుటుంబానివే! ఆ విధాన రాష్ట్రంలో తొలి పేపరు క్రైస్తవనాడు అయిందనుట అతిశయోక్తి ఎంతమాత్రమూ కాదు! దేవుని జ్ఞానాన్ని ఆలవోకగా పాఠకులకు వివరిస్తున్న క్రైసప్తవనాడు కొరకు, యాజమాన్యం కొరకు ప్రార్థనాసహకరాలందించుటలో మేమెంతో సంతోషిస్తుంటామన్న మీ మాటలే మాకు మరో బలం. అందుకు 'దేవునికి స్తోత్రము' - ఎడిటర్.**

# పితరులు నేర్పిన పాఠాలు



రెవ.డా. ఎం. ఎ. పాల్

చరిత్ర పుటలను తిరగవేయగలిగితే ఇశ్రాయేలు ప్రజల మధ్య అద్భుత క్రియలను జరిగించింది దేవుడేనని రుజువు పరచబడినది.

దేవుడు ఎటువంటి కార్యములు చేయగలవాడో ఇశ్రాయేలీయులకు తెలియపరచడంలో గల దేవుని ఉద్దేశ్యమేదనగా ఈ విషయం తరము నుండి తరతరములకు వారు తెలియజేయాలనునదియే. ఒక తరము వారు దీనిని ఎరిగి లేక కొన్ని తరాలవరకు ఇది తెలుసుకొని తరువాత మరిచిపోవాలని కాదు గాని ప్రతి తరము వారు ఈ విషయమును ఎరిగి యుండాలనునది దేవుని యొక్క అబీష్టమని కీర్తనాకారుడైన ఆసాపు కీర్తన 78లో తెలియజేస్తున్నాడు. ఇక్కడ ఒకసారి ఆసాపును గురించి వివరములు తెలుసుకొని ముందుకు వెళదాం. "ఆసాపు" అను మాటకు అర్థం "సేకరించువాడు". ఇతడు ఒక లేవీయుడు. యెహోవా మందిరమందు సంగీత సేవకొరకు దావీదు నియమించిన వారిలో "ఆసాపు" కూడా ఒక వ్యక్తియని 1 దినవృత్తాంతముల గ్రంథం 6వ వచనములో చూడగలం. అలాగే 2వ దిన.వృ. 29వ అధ్యాయం 30వ వచనం చూచినట్లయితే అతడు దీర్ఘదర్శియును, కీర్తనలు రచించువానిగాను ఉండుట గమనించగలము. (హిజ్కియా రాజ్యపాలనా కాలంలో రాజ ఉద్యానవన సంరక్షకుడుగా ఉండెడివాడు - దాస్తావేజులు వ్రాయువాడు - 18:18)

77వ కీర్తన 1-3 వచనాలలో ''నా ఆపత్కాలమందు నేను ప్రభువును వెదకితిని, రాత్రివేళ నా చెయ్యి వెనుకకు తీయకుండా దాచబడియున్నది. నా ప్రాణము ఓదార్పు పొందనొల్లకయున్నది. దేవుని జ్ఞాపకము చేసికొనినప్పుడు నేను నిట్టూర్పు విడుచుచున్నాను. నేను ధ్యానించునపుడు నా ఆత్మ కృంగిపోవుచున్నది, నీవు నా కన్నులు మూతపడనీయవు, నేను కలవరపడుచూ మాటలాడలేకయున్నాను" అన్న వాక్యములో ఇతడెంత మనో వ్యాకులత చెందియున్నాడో గ్రహించగలం.

"తొల్లిటి దినములను, పూర్వకాల సంవత్సరములను నేను మనస్సునకు తెచ్చుకొందును నేను పాడిన పాట రాత్రియందు జ్ఞాపకము చేసుకొందును. హృదయమున ధ్యానించుకొందును. దేవా, నా ఆత్మ నీ తీర్పు మార్గము శ్రద్ధగా వెదికెను" (కీర్తన 77:5,6). భారభరితమైన హృదయం కలిగియున్న కీర్తనా కారుడైన ఆసాపు ఎవరి దగ్గరనుండీ ఆదరణ పొందుటకు ఇష్టపడలేదు గాని, దేవుడు ఆయా సమయాలలో తన పితరుల కొరకు చసిన అద్భుతకార్యములను తన అంతరంగమందు జ్ఞాపకము చేసుకొని తన గతానుభవములో ఆయా కాలములయందు, సమయములందు తన అనుభవములను జాగ్రత్తగా నెమరువేసుకొని ఆదరణను పొందుటను గమనించగలము. కీర్తనాకారుడైన ఆసాపు అద్భుతాలను గూర్చి దివారాత్రులు తలంచుకుంటూ రాత్రి సమయములందు కీర్తనలు రచించి పాడేవాడు.

దేవుడు చేసిన అద్భుత కార్యములను బట్టి ఆయన ఎంతటి బలవంతుడో తెలుసుకొని వాటిని దాచిపెట్టకుండా తరతరములకూ తెలియజేయబడుచుండుటకు గాను హృదయం తరంగమందు గొప్ప భారము కలిగి స్తుతిచెల్లించుట యందు నిమగ్నమైయున్నవాడు.

"నా జనులారా! నా బోధకు చెవియొగ్గుడి. నా నోటి మాటకు చెవి యొగ్గుడి. నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను. మాకు తెలిసిన సంగతులను, మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను. యెహోవా స్తోత్రర్హక్రియలను ఆయన బలమును ఆయన చెసిన ఆశ్చర్యకార్యములను దాచకుండా వాటిని వారి పిల్లలకు మేము చెపెదము. రాబోవు తరములో పుట్టబోవు పిల్లలు దానినెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును, మీరునూ దేవునియందు నిరీక్షణగలవారై దేవుని క్రియలను మరువకయుండి, యదార్థహృదయులు కాక, దేవుని విషయమై స్థిరమైన మనస్సు లేనివారై తమ పితరులవలె తిరుగబడకయు, మూర్ఖతయు, తిరుగుబాటునుగల, ఆ తరమును పోలియుండకయు వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును, ఆయన యాకోబు సంతతికి శాశనములను నియమించెను. ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము అనుగ్రహించెను. మన పితరులు తమ పుత్రులను దానిని తెలుపవలెనని వారికాజ్ఞాపించెను" (కీర్తన 78:1-8)

దేవుని ఇశ్రాయేలు దేశమందు తన పితరులకు ఏమి ఆజ్ఞాపించాడో, దాని కొరకు సాక్షిగా యుండుటకు యాకోబును స్థిరపరిచాడు. అదేమిటంటే "వారి పిల్లలకు తెలియజేయుట" (నీవు నీ యింట కూర్చుండునపుడు, త్రోవను నడుచునపుడును, పండుకొనునపుడు, లేచునపుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి... ద్వితీ. 11:19). ఈ అరణ్యములో దేవుడు భోజనము సిద్ధపరచగలడాయనుచూ వారు దేవునికి విరోధముగా మాటలాడిరి. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్ళు కాలువలై పారెను. ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసము సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి. యెహోవా ఈ మాట విని కోపగించెను. యాకోబు సంతతిని హరించివేయుటకు కోపము పుట్టెను (కీర్తన 78:19-21). దీనికి కారణం ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు ఏమి చేశారో మరిచిపోయారు? బండలో నుండి ఆయన నీటి కాలువలను రప్పించెను. నదులవలె నీళ్ళు ప్రవహింపజేసెను. అయినను వారు ఆయనకు విరోధముగా ఇంకను పాపము చేయుచునే వచ్చిరి. అడవిలో మహోన్నతుని మీద తిరుగబడిరి. వారు తమ ఆశకొలది ఆహారమునడుగుచూ తమ హృదయములలో దేవుని శోధించిరి'' (కీర్తన 78:11-18)

ఇశ్రాయేలు జనాంగమును బానిసత్వపు కోరల నుండి విమోచించుటకు వినియోగించిన దేవుని విధానము అద్భుతమైనది. 400 సంవత్సరముల బానిసత్యము నుండి వారిని విమోచించుటకు దేవుడు ఏయే అద్భుత, ఆశ్చర్యకార్యాలు చేసియున్నాడో అవి తరతరములకూ తెలియజేయబడాలి. వాటియందొక కార్యమేదనగా ఎఱ్ఱసముద్రమును రెండుపాయలుగా చీల్చి, వాటి మధ్య ఆరిన నేలను చేసి, దానిగుండా ఇశ్రాయేలు ప్రజలను శత్రువుల చేతినుండి బయటికి రప్పించి, శతృశేషం లేకుండా ఆ సముద్రంలోనే హతమార్చుట. ఎంత అద్భుతం? ఇది దేవునికే సాధ్యం.

40 సంవత్సరములు అరణ్య ప్రయాణంలో లక్షలాది ప్రజలకు సమృద్ధియైన ఆహారం. జలమును ఇచ్చుచూ ఆయనే స్వయంగా వారి అవసములను తీర్చువానిగా మారిపోవడం. ఎంత ఆశ్చర్యం?

ఇటువంటి అద్భుత, ఆశ్చర్య క్రియలను మరచిపోతే వచ్చే నష్టం. " యెహోవా కార్యములను వారు లక్ష్యపెట్టరు. ఆయన హస్తకృత్యములను వారు లక్ష్యపెట్టరు. కావున ఆయన వారిని వృద్ధిపరచక నిర్మూలనము చేయును" (కీర్తన 28:5)

"మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించన సంగతులను చెప్పెదను" (కీర్తన 78:3) అనే ఆసాపు వంటి హృదయం కలిగిన వారు దేవునికి కావాలి. అలాకాకుండా చెడుతనము చేయుచూ, హృదయ కాఠిన్యము కలిగిన వారిగా యుండుట వలన అనేకమంది వారి బిడ్డల యొక్క భవిష్యత్తునకు నాశనకారకులుగా మారుతున్నారు. "బాలుడు నడువవలసిన త్రోవను వారికి నేర్పుము, వాడు పెద్దవాడైనపుడు దానినుండి తొలగిపోడు" (సామెతలు 22:6)


యేసుక్రీస్తు ప్రభువు నీ జీవితంలో చేసిన అద్భుతం నిన్ను రక్షించి రూపాంతరపరచుచుండడం. ఈ అనుభవాలను నీలోనే దాచుకొనకుండా అనేకులతో పంచుకుంటూ ముందుకు సాగాలి. ఆగిపోకూడదు. ఆమేన్!

కనుక రాబోవు తరమలవారిని సత్యమునందు స్థిరపచుట యందు శ్రద్ధవహించవలసిన బాధ్యత మనపై ఉన్నది. దీని మూలముగా రానైయున్న తరములు అభివృద్ధి, ఆశీర్వాదము, అభ్యుదయములను వారి స్వంతం చేసుకొని వాటిని అనేక తరాలకు పంచిపెట్టుటలో భాగస్వాములు కాగలరు.

## అవునా? కాదా?

**<u>సహకారం</u>** : కొంతమంది తమకు సహాయము చేసే స్తోమతున్నా తమతో అనుబంధం ఉన్నవారికేతప్ప మరొకరికి సహాయము చేయరు. తమతోనే కాదు గాని యేసుతో అనుబంధము ఉన్నవారందరికీ చేతనైతే సహాయము చేయాలని అనుకోరు. కొంతమంది సహాయము చేయకపోగా చేసేవారికి అడ్డుతగులుతున్నారు. **నిజక్రైస్తవులకు తెలిసేది హెల్ప్ గాని సెల్ఫ్ కాదు.** లేకపోతే ఆ క్రైస్తవ్యం నామకార్థమే తప్ప యదార్థంకాదు. యదార్థంగానున్నవారికే తినడానికి పదార్థం చివరకు పరమార్థం లభిస్తుంది.

**<u>ఆత్మకోసం ఆరాటం:</u>** దేవుడు ధనవంతుడు, సర్వలోక చక్రవర్తి అయిననూ నశించుపోతున్న ఆత్మలపట్ల భారము కలిగి పరలోకమునుంచి దీనుడుగా దిగి వచ్చాడు. ఒక్క ఆత్మకొరకు (సమరయ స్త్రీ కొరకు) మిట్ట మధ్యాహ్నవేళ బహుదూరమునుండి అలసి వచ్చాడు. ఆత్మను రక్షించుటకు, బలపరచుటకొరకు సుఖబోగాలు, ఘనతలు ఎంచుకొనక యేసు ప్రయాసపడ్డాడు. మనలో అనేకులు ప్రసంగించుటకు , ఘనత పొందుటకు పెద్దపెద్ద సంఘాలంటేనే ప్రాముఖ్యతనిస్తున్నారు. వీరు ప్రభువు కంటే గొప్పవారా? ఆయనకంటే ప్రసంగీకులా? మరియు ఆయన జక్కయ్య ఆత్మను రక్షించుట కొరకు ప్రయాస పడలేదా? ఆయనకంటే వీరు శ్రమపడి సేవ చేస్తున్నారా? సేవ చేయువారెవరైనా ఆత్మల రక్షణ కొరకే ప్రయాసపడాలి. అందుకోసం ఎన్ని శ్రమలనైనా ఓర్చాలి, అందులోనే ఆత్మీయానందాన్ని పొందగలగాలి.



డి. సోలోమోన్ రాజు
విశాఖ



**నవంబర్ 5**

- క్రీ.శ. 1605లో బ్రిటిష్ పార్లమెంటు భవనాన్ని పేల్చివేసేందుకు రోమన్ క్యాథలిక్కులు పన్నిన కుట్ర విఫలమైన రోజు. దీన్నే 'గన్ పౌడర్ ప్లాట్' అంటారు. 'గై ఫాకెస్' అనే వ్యక్తి పేలుడు సామాగ్రితో పార్లమెంటు లోపలికి వెళ్తుండగా భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. నాటి నుంచి ఏటా నవంబర్ 5న ఇంగ్లండ్‌లో బాణాసంచా కాల్చి 'గై ఫాకెస్ డే'గా జరుపుకుంటారు.
- క్రీ.శ. 1556లో జరిగిన రెండవ పానిపట్టు యుద్ధంలో అక్బరు సైన్యం భైరంఖాన్ నేతృత్వంలో హేమును ఓడించింది. అప్పటికి అక్బరుకు కేవలం 13 సంవత్సరాలే!

**నవంబర్ 6**

- క్రీ.శ. 1860లో అబ్రహాం లింకన్ అమెరికా పదహారో అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారు.
- క్రీ.శ.1913లో దక్షిణాఫ్రికాలో భారతీయ గని కార్మికులతో నిరసన ప్రదర్శన నిర్వహించిన గాంధీని పోలీసులు అరెస్ట్ చేసారు. ఆ అభియోగంపై ఆయనకు 9 నెలల జైలు శిక్ష వేశారు.

**నవంబర్ 7**

- క్రీ.శ. 1665లో మూడు శతాబ్దాలుగా ప్రచురితమవుతున్న 'లండన్ గెజెట్' పత్రిక తొలి సంచిక విడుదలైంది.
- క్రీ.శ. 1933లో గాంధీజీ హరిజనోద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**నవంబర్ 8**

- క్రీ.శ. 392లో రోమ్ సామ్రాజ్యాధినేత 'థియోడూసియస్' క్రైస్తవాన్ని తన రాజ్యంలో అధికారిక మతంగా ప్రకటించారు.
- క్రీ.శ. 1895లో 'విలియమ్ రాంట్‌జెన్' 'ఎక్స్‌రే'ను కనుగొన్నారు.





# సంఘాలలో .. వ్యాపారాలు ?

★ మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన విశ్వాస విషయములో పక్షపాతము గలవారై యుండకుడి

పేరు దేవునిది, వ్యాపారం వీరిది అను చందాన నేడు అనేక సంఘాలు వర్ధిల్లుచున్నాయని తెలుస్తుంది. సంఘంలోనున్న ఘనులైన వారు రెండు మూడు వారాలు రాకపోతే కాపరులకు, పెద్దలకు నిద్రపట్టదట. కారణం? ఆదాయం తగ్గిపోతుందని! మరుసటి రోజు వారిని దర్శిస్తే గాని వీరికి మనశ్శాంతి ఉండదట. ఏదో ఒక విధాన వారిని రప్పించువరకు నిద్రపోరని చెప్తూ ఇది వ్యాపారం కాదా ? అని విజ్ఞులైన క్రైస్తవులెందరో తన బాధను వ్యక్తపరుస్తూ ప్రశ్నిస్తున్నారు. సంఘంలో ఒక ధనవంతుడైన విశ్వాసిని గూర్చి మా సంఘస్తుడే అని గొప్పగా చెప్పుకుంటారు. అదే సంఘంలో గల బీదవానిని గూర్చి అలా చెప్పరేం ? ఎందుకు ఇటువంటి బీదా, గొప్పా తారతమ్యాలు. ఇటువంటివెంత మాత్రము సంఘాలలో ఉండరాదు. ఉంటే సంఘం పాడవుట ఖాయమని ఎరిగిన దేవుడు ముందు జాగ్రత్తగా తన గ్రంథంలో వ్రాయించిన పై లేఖనమే మనకు నిదర్శనం. సంఘాలలో ప్రతి దానికి వెలకట్టడమే. సంఘం తరుపున ఏ కార్యం జరగాలన్నా ఇంత రేటని నిర్ణయిస్తారు. అలా నిర్ణయించుట సమంజసమా ? సంఘాలలో బీదల పరిస్థితిని ఆలోచించరా అలా రేట్లను నిర్ణయించిన వారు. ధనవంతులకు సంఘాలలో జరిగే మర్యాదలే వేరు. వాటిని వర్ణించుటకు రాతలు సరిపోవు. సంఘాలలో అందరిని సమదృష్టితో చూడాలి. అలా చూడని ఏ సంఘమైనా వ్యాపార సంస్థే సుమా! వ్యాపారస్తులే గదా లోకాన రకరకాల మర్యాదలు పాటిస్తారు. సంఘాలు అలా ఉంటే ఎలా ? ఆలోచించండి! సంఘంలో వున్నవారందరు దేవుని పిల్లలేయని భావించాలి. దేవుని పిల్లల్లో గొప్ప బీదా అని తారతమ్యాలుండొచ్చా? దేవుడు పక్షపాతి కాడని లేఖనం చెప్తుంది కాబట్టి సంఘంలో అందరూ సమానులేయని గుర్తించి నడిపించువారే నిజక్రైస్తవులు . అటువంటి వారిచే నడిపించబడు సంఘము మాత్రమే లోకానికి ప్రభువు ను బహుఘనంగా ప్రకటిస్తుంది. ప్రియ విశ్వాసీ ! నీవెటువంటి నడిపింపుదారుని యొద్ద దేవుని లేఖనాల ప్రకారం ఎరుగుతున్నావు? ఆలోచించు!

**★ నా సహోదరులారా, మహిమా స్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన విశ్వాస విషయములో పక్షపాతము గలవారై యుండకుడి. ఏలాగనగా బంగారు ఉంగరము పెట్టుకొని , ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన యొకడు మీ సమాజ మందిరములోకి వచ్చినపుడు , మురికి బట్టలు కట్టుకొనిన దరిద్రుడును లోపలికి వచ్చిన యెడల మీరు ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన వానిని చూచి సన్మానించి - నీవిక్కడ మంచి స్థలమందు కూర్చుండుమని చెప్పి ఆ దరిద్రునితో - నీవక్కడ నిలుపుము. లేక ఇక్కడ నా పాదపీఠములకు దిగువున కూర్చుండుమని చెప్పిన యెడల మీ మనస్సులలో భేదములు పెట్టుకొని మీరు దురాలోచనలో విమర్శ చేసినవారగుదురు కారా ! నా ప్రియ సహోదరులారా, ఆలకించుడి ఈ లోక విషయములో దరిద్రులైన వారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానము చేసిన రాజ్యమునకు వారసులు గాను ఉండుటకు దేవుడేర్పరచుకొనలేదా ? అయితే మీరు దరిద్రులను అవమానపరచుదురు. ధనవంతులు మీ మీద కఠినముగా అధికారము చూపుదురు. మిమ్మును న్యాయసభలకు ఈడ్చుచున్నవారు వీరే గదా.**



★ యెహోవా గ్రంథమును 'పరిశీలించి' చదువుకొనుడి

**★ ....'యోగ్యులై'యుండిరి గనుక 'సంపూర్ణసిద్ధమనస్సు'తో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని 'ప్రతి దినమును' లేఖనములు 'పరిశోధించుచు' వచ్చిరి.**

బైబిల్లో లేనివి ఉన్నట్లుగా అనేక సంగతులు ప్రచారంలో ఉన్నాయి. దశాబ్దాలుగా అత్యధికుల్లో నాటుకొన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే జీర్ణించుకొనేఉన్నాయి. అందుకు సీనియర్లనుకుంటున్న **ప్రసంగీకులే** గాక **బైబిల్ కాలేజీలు** దోహదపడ్తున్నాయి. గొప్పోళ్లమనుకుంటున్నవారు చెప్పిందే బైబిలూ చెప్తుందనుకొనుట కేవలం వెర్రితనం. అలాగే పుట్టగొడుగుల్లా విదేశీ, స్వదేశీ సొమ్ములతో వెలుస్తున్న బైబిలు కాలేజీల్లో బోధించబడుతున్నదీ నమ్ముట, ఇతరులకు బోధించుటా వెర్రితనమే! ఎందుకంటే... లేఖనాలే మనకు బలం. లేఖనమేమంటుంది... 'పౌలు, సీలయు' బోధిస్తేనే వారు చెప్పినవి అలా ఉన్నావా లేవాయని లేఖనాలు పరిశోధించిరని దేవుడు వ్రాయించారు. మీరలా పరిశోధించక, గొప్పోళ్లు మరియు బైబిలు కాలేజీల్లో బోధించారని **గ్రుడ్డిగా** నమ్మితే దేవుని మాటే మీపై తీర్పు తీరుస్తుంది! జాగ్రత్తపడండి. ప్రాచుర్యంలో ఉన్న అనేక సంగతులను గూర్చి బైబిల్లో దేవుడెలా వ్రాయించారో చూపి వివరించుటే ఈ శీర్షిక! ముందుగా కానుకను గూర్చి....

### కానుక

మనలో అనేకులు కాపర్లకు, విశ్వాసులకు తామివ్వదలచినది ఇస్తున్నప్పుడు రహస్యంగా ఇస్తుంటారు. అలాగే దేవునికి ఇస్తున్నామన్నదీ రహస్యంగానే ఇస్తుంటారు. సహాయం చేయునప్పుడు కూడా అదే పద్ధతి అవలంభిస్తుంటారు. ఇది తప్పు. **కానుకన్నది బహిరంగము. రహస్యంగా ఇచ్చేది ధర్మము.** గమనించండి. మరింత తెలుసుకొనేందుకు ఉత్తరం వ్రాయండి.




నేడు కొందరికి 'దేవుని చిత్తం' అంటే ఏంటన్న దానికి జవాబు తెలియకపోవుట ఒకింత ఆశ్చర్యమే. మరికొందరైతే బైబిలే వారి శ్వాస అని ప్రగల్భాలు పలుకుతుంటారే గాని దానిలో ఉన్న దేవుని చిత్తాన్ని ఎరుగకున్నారు. క్రైస్తవులుగా పిలువబడుతున్నవారు ఈ లోకంలో జీవనాన్ని చూసుకుంటున్నారే గాని దేవునిలో జీవనమేంటన్న ఆలోచనే కానరాదు. పైకి మాత్రం దైవభక్తులుగా చలామణి అవుతుంటారు.

దేవుని పనిని మీ జీవితాల్లో నెరవేరుస్తున్నారా అని అడిగితే కొందరి జవాబులు ఎలా ఉన్నాయో ఒకసారి చదవండి...

**1. దేవుని పనా!..అమ్మో ఆయన పని చేయుటకు మేమెంతటివారము. మేము పేదపురుగువంటివారము మేము ఆయన పనికి సరిపోమండి.**

**2. దేవుడు కొందరిని ఏర్పరుచుకుంటారు వారి చేతనే ఆయన పనులను చేయించుకుంటారు.మాకు ఇంకా దేవుని పిలుపు రాలేదు.**

**3. అబ్బే... ఆయన పని అతికష్టమైనది మాబోటివారికి అది తగునా అంటూ, మా బ్రతుకుల్లో పనులనే సరిగా నిర్వర్తించలేకున్నాము ఇక ఆయన పని ఏం చేస్తాం చెప్పండి.**

**4. దేవుని పనా...! నేను చేస్తున్నానండి.. మా చర్చిలో అన్ని పనులు నేనే చేస్తాను. మా అయ్యగారి కాళ్లు నొక్కడం, ఆయనకు సంబంధించిన ప్రతీ పని చేయడం, చర్చి గచ్చులు కడగటం, కార్పెట్లు వేయటం ఇలా అన్ని రకాల పనులు ఛకఛకా చేసేస్తుంటానండి...**

ఇంకొన్ని వ్రాయటంలేదు. ఎందుకంటే అవి చర్చించుకొనుటే సిగ్గుచేటు సుమాండి! దేవుని సేవను గూర్చి ఎందరినో అడిగిన ప్రశ్నలకు వచ్చిన జవాబులే పైన పేర్కొనబడినవి. 'దేవుని చిత్తం' అంటే ఏంటి అని అడిగితే ఇలా బదులిచ్చారే గాని 'దేవుని చిత్తం' అంటే ఏంటి అని తిరిగి ప్రశ్న ఎవరూ వెయ్యకపోవుట కడుశోచనీయం.. ఒకింత బాధకరం. కొందరు కష్టమని, ఇంకొందరు మాకు పిలుపు రాలేదని, మరికొందరు దేవుని చిత్తానికి అర్థం తెలియక వారి చిత్తమే దేవుని చిత్తంగా పరిగణలోనికి తీసుకుంటున్నారు. 'నా కాడి సులువు' అని వ్రాయించిన దేవుని లేఖనం వీరు చదువలేదా? చదివి పెడచెవిన పెట్టారా? దేవుని చిత్తమేంటో అతి స్పష్టంగా బైబిల్లో వ్రాయిస్తే వీరు వాటిని చదువుతున్నారో లేక మనకు కాదులే అని సరిపెట్టుకుంటున్నారోనన్నది దేవునికే తెలియాలి. దేవుణ్ని తెలుసుకున్నవారు ఆయన పని సక్రమంగా చేస్తున్నవారు ఇవన్నీ చూచి ఎంతో వేదన చెందుతుంటారు. పోనీ వారు చెప్పితే వీరు వింటారా, వినరు సరికదా మా అయ్యగారు చెప్పింది తప్పంటావా అని వీరంగం చేస్తుంటారు. దేవుణ్ని ఏమన్నా పట్టించుకోనివారు వారి అయ్యగారిని మాత్రం పల్లెత్తుమాట అంటే మాత్రం అస్సలు ఊరుకోరు. ఇది దుష్క్రియే అనుట నిర్వివాదాంశం. దేవునికి సేవ చేయాలని వారిని క్రైస్తవులుగా చేస్తే వారు మాత్రం వారి అయ్యగారికి (దేవునికంటే ఎక్కువట) సేవలు చేస్తుంటారు. ఇలా చేస్తుంటే దేవుడు ఊరుకుంటారా? అసలు ఊరుకోరు. వారి క్రియల ఫలం వారిని దేవుడు అనుభవింపజేస్తారు. వారికే కాకుండా వారు అయ్యగారని పిలుపించుకుంటున్న వారికి కూడా దేవుడు సరియైన ప్రతిఫలాన్నే ఇస్తారు. **మనందరికి అయ్యగారు (నాన్న) దేవుడే.** ఆయనకే సేవ చేయాలే గాని ఈ లోకంలో అయ్యగారుగా పిలువబడుతున్న వారికి కాదు. **ఈలోక అయ్యగార్లు తప్పులు చేస్తారేమోగాని పరలోక అయ్యగారు తప్పును చూపుటే గాని తప్పు చేసేవారు కాదు.** ఇక 'దేవుని చిత్తం' అంటే ఏంటో వచ్చే సంచికలో తెలుకుందాం.



# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

ఈ శీర్షిక ఇప్పటికే పాఠకులనెంతో బలపరచిందని తెలిసింది. అవును! బైబిలును గూర్చి క్రైస్తవేతరుల్లోనే గాక క్రైస్తవుల్లో కూడా అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. వాటికి 'క్రైస్తవనాడు' ద్వారా ఇస్తున్న జవాబులు సేవకులను కూడా బలపరుస్తుయనీ తెలుస్తోంది. అయితే మీకో విన్నపం... మీరు తెలుసుకున్న జవాబులను మీకు వీలున్నంత మట్టుకు అందరితోను పంచుకోండి. అందువల్ల మరెందరో ఆయా జవాబులను ఎరిగేందుకు అవకాశముంటుంది. తద్వారా విమర్శనా దృష్టితో బైబిలును గూర్చి అజ్ఞానముగా మాట్లాడువారికి సమాధానం చెప్పుటయేగాక మనలోనూ అనేకులు 'వాక్యం'లో బలపడగలరు. రండి! 'క్రైస్తవనాడు'కు మీవంతు సహకారం మీరందించండి. మీ సహకారం కూడా మన అభివృద్ధికి ఓ కారణమని మేమెప్పటికీ మరచువారముకాము. మనమలా కూడి బైబిలు ఔన్నత్యాన్ని 'లోకానికి' చాటుదాం.

**గమనిక:** ఈ మధ్యే 'బైబిలుబాగోతం' అన్న పుస్తకాన్ని ఓ సహోదరుడు తెచ్చి యిచ్చారు. అందు ఆ రచయిత అనేక ప్రశ్నలను లేవనెత్తి విమర్శించారు. వాటికి సమాధానాలు త్వరలో వరుసగా ఇస్తాం. మేము స్పందించి జవాబులిచ్చుటకు ఓ బలమైన కారణముంది. అదేదనగా ఆ పుస్తక రచయితైన కోనా వీరబ్రహ్మం ఆయా బైబిలు కాలేజీలు పేర్లతో సహా తాను చదివిన బైబిలు డిగ్రీలను, సంవత్సరాలను కూడా 'బైబిలు బాగోతం' పుస్తకంలో ప్రచురించారు. ఆ వివరాలతోబాటు ఆయన లేవనెత్తిన ప్రశ్నలు, వాటికి జవాబులు త్వరలో.... వాక్యాసక్తులైన వారికోసం!

చదవండి! బలపడండి!! అనేకులతో చర్చించండి!!! మా కోసం ప్రార్థన చేయండి!!!!

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు www.christavanaadu.com

★ సత్యము నిమిత్తము ఎత్తి పట్టుటకై నీయందు భయభక్తులుగలవారికి నీవొక ధ్వజము నిచ్చియున్నావు.

మా అక్కాబావలు

## ప్రేమ్‌కుమార్ శివలక్ష్మి

పెండ్లిరోజు

(16-11-2010)

## శుభాకాంక్షలు

- వై.ఎల్. రవిరాజు & ధనరాజు



వారి కుమారుడు మా మేనల్లుడైన స్వర్ణరాజ్‌పాల్‌తో...

## తెలివితేటలకు చేపలే మందు!

మెదడు చురుగ్గా పనిచేయడానికి చేపలనుంచి అందే విటమిన్-డి ఎంతో సహకరిస్తుందంటున్నాయి తాజా అధ్యయనాలు. అందుకే చేపలను తరచూ ఆహారంలో చేర్చుకోవడంవల్ల బుద్ధి వికసిస్తుందని అధ్యయనం నిర్వహించిన శాస్త్రవేత్తలు అంటున్నారు. నలభైఏళ్లు దాటిన 3000 మందిపై జరిపిన పరిశోధనలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. నడివయసులో వచ్చే మతిమరుపును నివారించడంలోనూ చేపలు ఎంతో కీలక పాత్ర వహించడం విశేషమని మాంచెస్టర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు 'డేవిడ్‌లీ' అంటున్నారు.




# నిబంధనల తారతమ్యపోలికలు



బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల
చీపురుపల్లి

ఒకే చిత్రకారునిచే రూపొందించబడిన రెండు వేర్వేరు దృశ్యాలు కొన్ని పోలికలు కలిగియున్నట్లే దేవుని నిబంధనలు రెండును పలు విధముల సారూప్యత కలిగియున్నవి. నరహత్య, వ్యభిచరించుట వంటివి నేరమని ఉభయనిబంధనలు తెలుపుచున్నవి. మనము దేవుని ప్రేమించవలెనని, ఆయనకు విధేయులై యుండవలెనని యింకను యితరులను కూడ ప్రేమించవలెననియు సదరు నిబంధనలు రెండును చెప్పుచునే యున్నవి. అయినను వీటి మధ్య అనేక వ్యత్యాసములున్నవి.

పాత నిబంధనను ఇశ్రాయేలు జనాంగముతో దేవుని ఒడంబడిక (ద్వితీయోప 5:1-4 & ఎఫెసీ 2:11-13)గా గుర్తించగలము. నూతన నిబంధన (New Testament) అన్ని జాతుల ప్రజలతో దేవుడు సమ్మతించిన ఒప్పందము (మార్కు 16:15,16 & గలతీ 3:28). మొదటిది ప్రవక్తయైన మోషే ద్వారా అనుగ్రహింపబడగా (గలతీ 3:19 & యోహాను 1:7), రెండవ దాని మధ్యవర్తి దైవసుతుడైన క్రీస్తుయేసు (హెబ్రీ 9:15). ఒకటి జంతువుల రక్తముతోను (నిర్గమ 24:1-8) మరియొకటి దేవుని ఏకైక కుమారుని రక్తసమర్పణముతోను (యోహాను 3:16, లూకా 22:20 & హెబ్రీ 9:15-26) నియమించబడినది.

యేసుని సిలువ మరణముతో పాత నిబంధన ముగియగా లేదా, కొట్టివేయబడగా (కొలస్సీ 2:15 & గలతీ 3:24,25) ఆయన మరణించి తిరిగిలేచిన పిదప క్రొత్త నిబంధన అమలు కాబడినది (హెబ్రీ 9:15-17). యూదులు దాస్యమను కాడి (పాత నిబంధన) క్రింద చిక్కు కొనిరి గాని ( గలతీ 5:1-3 & అపో.కా. 15:10) అన్ని జాతులకు క్రొత్త నిబంధన స్వాతంత్ర్యము నిచ్చు పరిపూర్ణమైదిగా మారినది (యాకోబు 1:25, రోమా 1:16 & మత్తయి 28:19). పాత నిబంధన ప్రకారము ఇశ్రాయేలీయులు ఒక ప్రత్యక్ష గుడారమును, తరువాత భౌతిక పరమైన వస్తుగణముతో రూపించబడిన ఒక దేవాలయమును కలిగియుండిరి (నిర్గమ 36-40 & 1 రాజులు 6-7). నూతన నిబందన ప్రకారము క్రైస్తవులు సంఘమను ఒక ఆత్మీయ దేవాలయముగాను, క్రీస్తను పునాదిపై రాళ్లుగాను కట్టబడినారు (1కొరింథీ 3:11,16,17 & 1 పేతురు 2:9,10).

పాతనిబంధన ఆచరణలో అనేక పవిత్ర దినములు, బలులు మరియు విందులతో కూడిన పండుగలు కలిగియుండుటయే గాక ఇశ్రాయేలీయులు తరచు ఒకే పట్టణములో కూడుకొనెడివారు (లేవీ 23 అ॥, నిర్గమ 34:24 & ద్వితీయోప 12:1-11,26,27). ప్రపంచమంతటను క్రైస్తవులు వారంలోమొదటి దినమున (హెబ్రీ 10:25, మత్తయి 18:20, అపో.కా. 20:7, మార్కు 16:9-11, 1 పేతురు 1:13, రోమా 3:24-26, అపో.కా. 25 అధ్యా., 1 కొరింథీ 16:1-3, ప్రకట 1:10 & హెబ్రీ 1:1-3) ఆయా ప్రదేశములలో స్థానిక సంఘములుగ దేవుని ఆరాధించుటకు కూడుచోట్ల క్రీస్తు మరణ జ్ఞాపకార్థమై చేయు ప్రభురాత్రి భోజన సంస్కారము క్రొత్తనిబంధనకు చెందియుండును (యోహాను 4:21-24, అపో.కా. 20:7, 1కోరింథీ 11:17-26 & 16:2). ఇంకను దర్మశాస్త్రము చెప్పువాటిలో ఆర్జనలోనుండి దశమ భాగములు సమర్పించుట, జంతు, దహన బలులర్పించుట మరియు ఆరాధనలో వాయిద్య సంగీతములుండుటను (లేవీ 3-7, 27:30 & 16 :12) గూర్చి క్రొత్త నిబంధన సమర్పించుట లేదు గాని కీర్తించుట (పాడుట), ప్రార్థించుట, బోధించుట, ఉపదేశించుట, ప్రభురాత్రి భోజన సంస్కారము మరియు సభ్యులందరు వారి మనస్సులో నిశ్చయించుకొనిన ప్రకారము (వర్థిల్లిన కొలది) కానుకలిచ్చుట అనువాటిని గూర్చి వివరించు చునేయున్నది (ఎఫెసీ 5:19, 1 కొరింథీ 14:15,16; 16:12, 2కొరింథీ 9:7 & అపో. కా. 20:7). ఇశ్రాయేలీయులలో ఒక తెగనుండి మాత్రమే యాజకులగుటకు పాత నిబంధన అనుమతించును నిర్గమ 28:1, సంఖ్యా 3:1-10 & హెబ్రీ 7:5) గాని నూతన నిబంధన ప్రకారము ప్రత్యేకించబడిన జాతినుండి యాజకత్వము లేదు గాని యేసుక్రీస్తే ప్రధాన యాజకుడు (హెబ్రీ 3:1,4,14-16) కాగా క్రైస్తవులందరును యాజకులే (1 పేతురు 2:5,9 & ప్రకటన 1:6).

ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయుల నివాసస్థలముగా ఫలించు కనాను (నిర్గమ 6:4 & 1 రాజులు 8:56)ను వాగ్దాన భూమి చేయగా క్రొత్తనిబంధన విశ్వాసులుగా మిగులు క్రైస్తవులందరకు పరలోకరాజ్యము ఒక శాశ్వతమైన వారసత్వపు ఆస్తిగా వాగ్దానము చేసియున్నది (యోహాను 14:2, 1పేతురు 1:4 & ప్రకటన 2:10)




## టిప్స్

* బాదంపప్పుని వేడినీటిలో ఓ పదినిమిషాలు నానబెడితే పొట్టు సులభంగా తీసేయొచ్చు.
* వెండిపాత్రలను చిటికెడు గోధుమపిండి, ముగ్గుకలిపి రుద్దితే తెల్లగా మెరుస్తాయి.
* దుస్తులపై టీ పడిన చోట పంచదార చల్లి రెండునిమిషాలయ్యాక చల్లని నీటితో కడగండి. మరకలు పడవు.
* తుప్పుపట్టిన మేకులు, గొళ్ళాలపై కొద్దిగా కిరోసిన్ చల్లితే కొద్దిసేపటికి తుప్పు వదలిపోతుంది.
* మొహం జిడ్డుతత్వం పోవాలంటే గులాబీలు వేసి వుంచిన నీటితో కడుక్కోవాలి.
* పంచదార డబ్బాలో కొన్ని లవంగాలు వేసి పెడితే చీమలు చేరవు.

## చెప్పుట మా వంతు! వినుట, వినకపోవుట మీ వంతు!!

# మిషనరీల నిర్వాకాలు!

వీధిలోను, ఊర్లోను గుర్తింపే ఉండదు. గౌరవం అసలే ఉండదు. ఆ ప్రాంతీయుల్లో ఎందరికో వీరెలా ఉంటారోనన్నది తెలియదు. తెల్సిన ఏ కొందరికో, వీళ్లెప్పుడు ఇక్కడుంటారో ఎప్పుడెక్కడుంటారో తెలియదు. కానీ వీళ్ల బుట్టలో పడి క్రీస్తు పరిచర్యల పేరున ధనాన్ని పొగొట్టుకుంటున్న స్వదేశీ, విదేశీ 'దాతలకు' మాత్రం వీరి ఉనికి తెలుస్తుంది. ఆ ధనంతో వీరి ఆస్తులు, విలాసవంతమైన వీరి జీవితాలు మాత్రం వీరుంటున్న ప్రాంతీయులకు కన్పడుతుంటాయి. క్రైస్తవ మిషనరీల పేరున సేవలు వెలగబెడుతున్న అనేక నాయకులు, సంస్థలపై ఆయా ప్రాంతాల్లో క్రైస్తవ, క్రైస్తవేతరుల మధ్య జరుగుతున్న చర్చల సారాంశం ఇది!

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ మన కాలిగోళ్లకంటే చేతిగోళ్ళు నాలుగురెట్లు వేగంగా పెరుగుతాయి.



❖ నిద్రిస్తున్నప్పుడు మనం వాసన పీల్చలేం.

❖ జిరాఫీలు దగ్గలేవు.

❖ తుమ్ము గంటకు వంద మైళ్లు వేగంతో ప్రయాణిస్తుంది.

❖ అన్ని దేశాలకంటే డెన్మార్క్ జెండా ప్రాచీనమైంది. ఇది 1219 నుంచీ వాడుకలో ఉంది.

❖ పసిఫిక్ మహాసముద్రం కంటే అట్లాంటిక్ మహాసముద్రంలోని నీరు ఉప్పగా ఉంటుంది.

❖ నాలుగువేల ఏళ్ల క్రితం ఈజిప్టులో పిల్లిని చంపినవారికి మరణశిక్ష విధించేవారట.

❖ ఆరు మైళ్ల దూరంలోని దుర్గంధాన్ని కూడా ఆవులు గుర్తిస్తాయి.

❖ ఎండకు చర్మం కమిలిపోవడమన్నది (సన్‌బర్న్) మనుషుల్లోనూ, పందుల్లోనేనట.

❖ పళ్లల్లో అత్యధిక శక్తినిచ్చేది 'అవొకాడో'. ఈ పండు 100 గ్రాములకు సుమారు 190 కిలో క్యాలరీల శక్తినిస్తుంది.



❖ స్టాంపును అతికించడానికి నాలికతో తడిపిన ప్రతిసారీ క్యాలరీలో పదోవంతు శక్తి ఖర్చవుతుంది.

❖ ఈఫిల్ టవర్ పైకొనకు ఎక్కడానికి 1665 మెట్లున్నాయి.

❖ ఆరు నుంచి ఎనిమిది వారాలు వచ్చేదాకా శిశువులకు కన్నీరు ఉత్పత్తి కాదు.



❖ కనురెప్పల మీది వెంట్రుకల జీవితకాలం ఐదు నెలలు.



❖ రెండో ప్రపంచయుద్ధంలో సైనికులు, సాధారణ పౌరులు కలిపి ఆరుకోట్లకుపైగా మరణించారు.

పుస్తక సమీక్ష...

# మనసులోతుల్లోకి దూరి...

(కవితా సంపుటి) - డా॥ ఎన్. జయకుమార్ రావు



క్రైస్తవ తెలుగు సాహిత్య బాషలో విప్లవాత్మకమైన మార్పులు తేవాలని, అది ఒక ఉద్యమంగా చేస్తేగాని సాధ్యపడదని ఈ కవితా సంపుటిలో రచయిత "నా నుడికారం" అని వ్రాస్తూ ఆయన లక్ష్యాలు ధ్యేయాలు వివరించారు. ఆ మేరకు ఆయన చేసిన ఒక ప్రయోగమే ఈ పుస్తకం. ఇది క్రైస్తవ బుక్ డిపోలలో మాత్రమే గాక అన్ని పుస్తక విక్రయశాలల్లో లభించేలా చేయాలని ఆయనదీక్ష

"క్రైస్తవ సాహితీక్షేత్రంలో విరబూసిన ముద్దబంతిపువ్వులు, ముగ్ధమనోహరాలు. ఎదపై సవ్వడి చేసే మువ్వలు, గుండెల్ని చీల్చి వేసే గుళికలు " - రెవ.డా॥ దాస్‌బాబు

తన కథానాయకుల "మనసులోతుల్లోకి దూరి" తెలుగు పాఠక ప్రపంచానికి ప్రబోధాత్మకమైన ఆధ్యాత్మిక క్రైస్తవ విశ్వాస పుష్ప పరిమళాలను పంచారు" - వేద శ్రీ రెవ. డా. డి.వి. డానియేలు

"బాషాపరంగా చూస్తే ప్రతి పదంలోనూ, ప్రత్యక్షరంలోనూ తెలుగు వెలుగు జిలుగులు నేత్రపర్వంతో పాటు శ్రోతృపర్వం చేస్తున్నాయి" - డా. మీగడ రామలింగస్వామి

<u>ప్రతులకు</u>

ద్వారకానగర్
విశాఖ -530016

ఆల్ఫా బుక్ సెంటర్
73, ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్
గవర్నరుపేట,
విజయవాడ - 520002

గురుద్వార ప్రక్కన
స్టేషన్ రోడ్
సికింద్రాబాద్- 500025

లేదా

డా. ఎన్. జయకుమార్ రావు
50-44-4, సీతమ్మధార విశాఖపట్నం -5300013

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు www.christavanaadu.com

<u>లోకోక్తి</u>: మనం వెతకవలసింది చెప్పే కులగోత్రాలు కాదు, చెప్పినదానిలోని మంచిచెడులు.

# క్రైస్తవుల్లో "కులపిచ్చి" నిర్మూలనకో ఉద్యమం?!

క్రైస్తవులైన తర్వాత కూడా మనలో అనేకులు తమకులానికి సంబంధించిన తోకలను తగిలించుకుంటున్నారు. వారిలో పేరిన్నికగన్న వారూ ఉన్నారు. 'బోధలేవెూ ఘనం -మాదిరెవెూ హీనం' అన్న చందాన వారి వారి ప్రవర్తనలుంటాయి. ఈ కులపిచ్చి సంఘకార్యక్రమాల్లోనే గాక బయటవారి దగ్గరా చూపెడుతూ తమ కులదర్పాన్ని ప్రదర్శించువారూ ఎక్కువే. బోధల్లో మాత్రం 'పాతవి గతించెను' అంటారు. బ్రతుకులో మాత్రం అంతా పాతవాసనలే. ఇట్టి వారు లోకంలో తమకులాన్నే బహుగా ప్రకటించుకొనే వారి కోవకు చెందుతారు. వీరి ప్రచారరాల్లో కుల ప్రదర్శన ముందు! క్రీస్తు ప్రకటన వెనుక!! ఉంటుంది. అట్టి వారందరూ ప్రత్యక్షంగానే దేవునికి కులాన్ని అంటగట్టేస్తున్నారని ఎరగాలి. లేకుంటే క్రైస్తవనాడు దృష్టికి అటువంటివనేక సంగతులను తీసుకొస్తున్న వారే గాక క్రైస్తవనాడు పాఠకులూ ఓ 'ఉద్యమాన్నే చేపడతామంటున్నారు. కులపిచ్చితో తమ పేర్లకు మూందూ వెనుకా తోకలను తగించుకొనే వారలారా జర జాగ్రత్త!

**<u>స్పందన</u>: గత సంచికలో ఇవ్వబడిన పై ముందస్తు ప్రకటనకు సంబంధించి అనేకులు స్పందించారు. ఈ శీర్షికకు సంబంధించి గత క్రైస్తవనాడుల్లో అనేకసార్లు కొంత కొంత వివరణ ఇవ్వబడింది. మరింత వివరణ రాబోవు సంచికల్లో ఇస్తాం.**

<u>గమనిక</u> : గత సంచికలో ఈ శీర్షికలో సాంకేతిక కారణాలవల్ల కొన్ని అక్షర దోషాలు వచ్చాయి. వాటిని సరిచేస్తూ మరోసారి ఆ ప్రకటన ఇవ్వడమైంది.



**మనీ సర్క్యులేషన్.. అక్రమ సంపాదనకై వెంపర్లాటలో 'మునిగి'పోతున్న విశాఖ క్రైస్తవనాయకులు... పాస్టర్లు?!**

డిసెంబర్ స్పెషల్

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — దేవుడు ప్రమాదాలను ఎందుకు జరగనిస్తాడు?

"ముంబై సమీపంలో కూలిన విమానం. ప్రయాణీకులలో 90మంది అక్కడికక్కడే మృతి చెందగా, 100 మంది బ్రతికి బయటపడ్డారు". పొద్దున్నే పేపరు చూడగానే ఇలాంటి విషాదకరమైన వార్తలు కనిపించినప్పుడు, మన మనసులో అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. ఇటువంటి దారుణ ప్రమాదాలెందుకు జరుగుతాయి? ఇవి కేవలం యాదృచ్ఛికమా? లేక దైవ నిర్ణయమా?

జలియన్ వాలాబాగ్‌లో ప్రశాంతంగా సమావేశం జరుపుకుంటున్న వారిని, బ్రిటీషు సిపాయిలు చుట్టుముట్టి, ఎవరూ తప్పించుకుపోకుండా, మైదానానికి ఉన్న ఒకే ఒక్క గేటును మూసివేసి, వారిపై కాల్పులు జరిపారు. అధికారంలో ఉన్నవారు ప్రజలపట్ల ఇంత కిరాతకంగా ప్రవర్తించినపుడు "దేవుడు చూస్తూ ఊరుకున్నాడా?" అని మనుష్యులు ఆలోచనలో పడతారు.

శివుడి ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదని మన విశ్వాసం. నడిచేది, నడిపించేది నేనే" అని గీతా ప్రబోధం. దైవ చిత్తానుసారమైతే తప్ప ఎక్కడా ఎప్పుడూ ఏదీ జరగదని క్రిస్టియన్‌ల విశ్వాసం. అలాంటిదే అన్ని మతాల నమ్మకం.

"దేవుడు ప్రమాదాలను ఎందుకు జరగనిస్తాడు?" అనే పుస్తకంలో ఈ ప్రశ్నకు క్రిస్టియన్ భావజాలంలో, అదృక్కోణం నుండి చెప్పిన జవాబులు ఉన్నాయి. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం. ఏ పేపర్లో చూశారో పోస్టు కార్డులో వ్రాయండి.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు

పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

**CBCNC** సిబిసిఎన్‌సి **JANUARY 2011**

ఐక్య

# మహాసభలు

ప్రార్థించండి! **విజయనగరం** పాల్గొనండి!!

**స్థలం**
ఎస్.ఎమ్.బి. చర్చ్
ఎస్.బి.ఐ. ప్రక్కన




కన్వీనర్
'సంఘమిత్ర'
ఆర్.ఎస్. జాన్

**తేదీలు**
14,15,16
జనవరి 2011

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు www.christavanaadu.com

## ఆరోగ్యసూత్రం నిద్రే




❊ మధ్యాహ్నం నిద్రపోవడం మానివేయాలి. ఈ నిద్ర రాత్రిపూట నిద్రని దెబ్బతీస్తుంది.
❊ ప్రతి రోజు క్రమం తప్పకుండా కొన్ని ఆరోగ్యసూత్రాలను పాటిస్తే సక్రమమైన నిద్ర ఉంటుంది. ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ చేయడం, క్రమం తప్పకుండా యోగా చేస్తే శరీరం ఫిట్‌గా ఉండటమే కాకుండా సుఖంగా నిద్రపోవడానికి కూడా సహాయం చేస్తుంది.
❊ ఆడవారు ఇంటి పనులు చేసి ఎక్కువగా అలసిపోతుంటారు. ఇటువంటి వారు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి. దానివల్ల వారికి మంచి నిద్ర పడుతుంది.

వాక్యమందిస్తున్న రెవ.డా. ఎం.ఎ.పాల్ ప్రక్కన తెలుగు తర్జుమా దారుడు



ఇన్‌సెట్లో క్రైస్తవ హక్కులను కాపర్లకు తెలియజేస్తున్న రెవ.డా.ఆర్థర్ ప్రసాద్ (రాజమండ్రి)



రెవ.డా. ఎం.ఎ.పాల్, బ్రదర్ కోట సుబ్బారెడ్డి, హాజరైన కాపర్లు

విశాఖ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో

## పాస్టర్స్ డే

<u>విశాఖపట్నం, నవంబర్ 1:</u> స్థానిక క్రైస్ట్ చర్చిలో 'పాస్టర్స్ డే' జరిగింది. విశాఖ సెంట్రల్ కమిటి వారు నిర్వహించారు. గతేడాది నవంబర్ 12న నిర్వహించిన 'పాస్టర్ డే' ని ఈ ఏడాది నవంబర్ 1కి మార్చారు. నేటి పాస్టర్స్ డేలో రెవ. డా. ఆర్థర్ ప్రసాద్ (రాజమండ్రి) క్రైస్తవులకు ప్రభుత్వం తరుపున రావల్సినవాటిని పొందేందుకు తమ వంతు కృషి తాము చేస్తున్నామని తెలిపారు. అందుకు రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఏకతాటిపై వచ్చి సహకరించాలని కోరారు. రెవ. డా. ఎం.ఎ.పాల్ వాక్యాన్నందించారు. తదనంతరం కాపర్లకు విందు ఏర్పాటు చేసారు. ఈ కూటమిలో రెవ.విన్సెంట్ జకర్యా, జార్జిబాబు, రెవ. రాజిబాబు మరియు బ్రదర్ కోట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. బ్రదర్ కోట సుబ్బారెడ్డి ఈ కార్యక్రమానికి తనవంతు సాయమందించారని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ముగ్గురు సేవకులకు 'క్రీస్తు సేవారత్న' బిరుదుతోబాటు పదివేల రూపాయల సహకారమందించారు. అందుకున్న వారిలో క్రైస్తవనాడును తొలినాళ్ళనుంచి అభిమానిస్తూ ప్రార్థిస్తున్న రెవ. యేసురత్నం దంపతులు (విశాఖ) ఉన్నారు. గుంటూరు నుంచి రెవ. ఇశ్రాయేలు, విశాఖనుంచి సీనియర్ పాస్టర్ జార్జిరాజు శ్రీమతి ఉన్నారు.






*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*